శ్రీ ర స్తు.

# పురుషసూక్తార్థము.

శ్రీ విశ్వకర్మ పరబ్రహ్మణేనమః.
శ్రీ సరస్వత్యైనమః.
శ్రీ బోధాయనాచార్యగురువేనమః.

శ్రీమద్వేంకటరామాచార్యపౌత్ర
శ్రీమద్వేంకటసుబ్రహ్మణ్యేశ్వరాచార్యపు
త్ర సుకవిజనవిధేయ శ్రీ శేషాచలావ
ధానినామధేయ ప్రణీతంబైన పురుషసూ
క్తాంధ్రవ్యాఖ్యానమును
బ్రహ్మశ్రీ కూచిపూడి-అక్షయలింగ
శాస్త్రులవారిచే పరిష్కరింపబడి

ఏలూరు
దా॥ శివరామయ్యగారి
శ్రీమత్త్రిపురసుందరీముద్రాక్షరశాల
యందుముద్రించి ప్రచురింపఁబడియె.
౧౯౧౪ సం॥

Registered copy right.

వెల రు ౦—౪—౦

OFFICE ... REG. 22 OCT. ... MADRAS

శ్రీరస్తు.

# పురుషసూక్తార్థము.

శ్రీమదద్వైతబ్రహ్మఅనగా పరమాత్మా।ద్వయో నభవతీత్యద్వైతః=పరమాత్మ స్త్రీపురుషుడు కానివా డని అర్థము.

౧ అట్టిపరమాత్మ పౌరుషత్వమును వహించి। ప్రతి ...ంప చేసిన। పంచభూతములవల్లనుండి। పురుషరూప మయిన ప్రపంచమును। నిర్మాణమును చేసినందున। యీ మంత్రమునకు। పురుషసూక్తముఅని। పూర్వమే। సా ...ంగ సనాతనఅహాభువనాది బ్రహ్మఋషులు నామ ...కరణమును ఏర్పరిచిరి, అట్టిపురుషుడుఅనంతనామరూ ...పములుకలవాడని యీమంత్రమునందు ప్రతిపాదించు ...టచేత అనంతనామరూపములు గలపురుషుడు ఎవ్వ

7. ...మే పురుషుడు అనంతనామ రూపములుకలవాడో। ...నునిశంక ఈప్రపంచమునకు ఈమంత్రమునందే నివ ...ంపబడియున్నది-

శృతి॥ విశ్వకర్మణస్సమవ ర్తతాధి,। తస్యత్వ
ష్టా విదధద్రూపమేతి- తత్పురుషస్యవిశ్వ మాజానమ
గ్రే=అర్థము=విశ్వకర్మణః అనగా। అద్వైతబ్రహ్మఅని
న్ని। తద్రూపమేత్వష్టప్రజాపతి నామముచే ప్రాదుర్భ
వించబడినదనిన్ని।ఆత్వష్టప్రజాపతి అనేపురుషునికి।ముం
దుగా।విశ్వముపుట్టినదని। మంత్రార్థముప్రతిపాదించు
చున్నది-।ఇట్టిప్రతిపాదకమయిన మంత్రమునందున్।భ
గవంతునిచేత చెప్పబడినపురుషుడు।త్వష్టప్రజాపతిఅని
గ్రహించజాలక।ప్రజలు।రాగద్వేషాదులచేత। శైవ-
వైష్ణవ- శాక్తేయ- గాణాపత్య- సౌరవ- చాంద్రక
పాల- గారుడ- లైంగికాద్యనేక మతాంతరులై।ఆపు
రుషుడు।శివుడని శైవులున్ను।విష్ణుఅని వైష్ణవులున్ను
శక్తియని శాక్తేయులున్ను।గణపతిఅని।గాణాపత్యులు
న్ను। సూర్యుడుఅని సౌరులున్ను। చంద్రుడని చాం
ద్రులున్ను।కపాలధరుడుఅని। కాపాలికులున్ను।లింగ
మని।లైంగికులున్ను। గరుత్మంతుడని।గారుడాద్య నే
మతములవారు। అనేకభిన్నములుగా। అనేకభాష్యము
లను।బుద్ధిమేధావంతముచేత చేశినారు। యీభాష్యా
లను చేశినవారందరు।ఆవిరాట్పురుషునికి।భగవత్ప్రేరి
మయిన।త్వష్టప్రజాపతిఅనే నామమునకు।ఏకీభవించ
పోయినప్పటికి।యీప్రపంచసృష్టి।ఏక నామమునందు
రూపించిన వారున్ను కారైరి= ప్రపంచకారణము
య్యున్ను।పృథివ్యాదిపంచభూతములలో। పృథివిభూతమ
బ్రహ్మఅనిన్ని।ఆపోభూతము। నారాయణుడనిన్ని।

జో భూతము।రుద్రుడనిన్ని।వాయుభూతము। ఇంద్రుడనిన్ని।ఆకాశభూతము। ఆదిత్యుడనిన్ని।యీవిధముగా=

రుద్రోవా అగ్నిరితి=శ్రుతేః=శ్రుతిస్మృతిపురాణేతిహాసములవలన।ప్రతిపాదించిన।పంచబ్రహ్మలు। ప్రపంచపోషకులైయున్నారు।యీ।ప్రపంచపోషకులైన।బ్రహ్మవిష్ణురుద్రేంద్రాదిత్యాదిదేవతలు। సర్వోత్కృష్టులైనట్టయితే।ఆపంచభూతములను।సృజించిన విశ్వకర్మ।ఎంతసర్వోత్కృష్టుడని। చెప్పవచ్చును=యేరేతస్సువలన।యేపురుషుడుత్పన్నమవుచున్నాడో। ఆ పురుషుడు।ఆరేతోరూపుడైన తండ్రిని।భగవత్స్వరూపునిగా।పూజించుచున్నాడుగాని,। తక్కినపురుషులందరు।పూజించవలసిన ప్రమాణములు। యెంతమాత్రము లేవు।ఆవిధముగానే।యేపురుషుడేమతమునందు ప్రవేశించునో।ఆమత దేవతాపురుషునికి సర్వోత్కృష్టుడగుచున్నాడు- గాని।తక్కినమతస్థులంతరు।ఆదేవతను। సర్వోత్కృష్టునిగా చూడరు=అట్టిమతాంతరములైన భావ్యములు। ప్రమాణములుకానేరవు। దేవతిర్యఙ్మానవాదిచరాచరములను।సృజించిన।జగన్నిర్మాణస్వరూపుడయినట్టి భగవంతుని దేవతిర్యఙ్మానవులు మొదలుగాగల స్థావరజంగమాది సమస్తప్రాణులు।విశ్వముకుకర్మస్వరూపుడయిన। విశ్వకర్మను।జగద్రక్షకుని = పూజించినటుల। ప్రమాణములు ప్రత్యక్షము లక్ష్యమగుచున్నవి.

గావునసకల ప్రజాసహితమయిన ప్రపంచమును ప్రాదుర్భవింపచేసిన పరమాత్ముడెట్టివాడో తెలుసుకొనజాలరని ఆపరమపురునికి ఆనామము ఆమంత్రముసందే భగవత్ప్రేరితమై యున్నదిగనుక అట్టిపరమాత్మ ధ్యానపరాయణుండనై ఉపన్యాసములతో ఉత్ప్రేక్షించిన భాష్యములనుపుచ్చుకొనక ఉపపదములను ప్రయోగించక భగవత్ప్రేరితమయిన మంత్రమూలముయొక్క అర్థమునకుసమన్వయములయినశ్రుతిస్మృతి ఉదహరణలనుకనుపరుచుతూ ఆంధ్రభాషచే పురుషసూక్తార్థమును చేయుచున్నాను.

ఓం.

మూలము.

ఓం సహస్రశీర్షాపురుషః సహస్రాక్షస్స హస్రపాత్ సభూమింవిశ్వతోవృత్వా అత్యతిష్ఠద్దశాంగులం.

పదవిభాగము.

ఓం-సహస్రశీర్షా-పురుషః సహస్రాక్షః సహస్రపాత్=సః=భూమిం=విశ్వతః=వృత్వా=అత్య తిష్ఠత్=దశాంగులం=

—అర్థము—

వి
ష్ణు ఓం=ప్రణవస్వరూపముగు సః ఆకర్మ భూమిం=
రూ విశ్వము ను=వృత్వా=ఆవరించి=బ్రహ్మసూత్రే=తతో
బహుశ్యాం ప్రజాయేయేతి । తతః=మహత్తత్వానంతర
యి ము=బహుశ్యాం=అనేకములయ్యె=యే=ప్రజాః-ఏప్ర
బ్ర జలు నేనేపకరణముపొందుచున్నవో । సః । ఆకర్మస్వరూపు

డైన। పురుషః విశ్వకర్మా యజుర్వేదే। విశ్వకర్మా మనసా। విశ్వకర్మ మనసా=మనస్సంకల్పమాత్రము చేతనే సహస్రశీర్షా సహస్ర శబ్దమునకు। అనేకములను అర్థము=కావున అనేక శిరస్సులు=సహస్రాక్షః=అనేక నేత్రములు=సహస్రపాత్= అనేక పాదములు=గలవాడై=విశ్వతః పృథివ్యాది పంచ భూతముల వల్లనుండి=దశాంగుళం=పది అంగుళముల పరిమితిగల=రూపమును=అత్యతిష్ఠత్ అతిక్రమించిన వాడాయెను.

తాత్పర్యము-

యో వేదాదౌ స్వరః ప్రోక్తో। వేదాంతేచ ప్రతిష్ఠితః। తస్య ప్రకృతి లీనస్య యః పరస్స మహేశ్వరః= వేదముల యొక్క ఆద్యంతముల యందు ప్రతిఫలించుచున్న ఏ ప్రణవము విశ్వముగా ప్రతిష్ఠించబడినదో=విశ్వమునందు వ్యాపకమైన ఏకర్మ ఉత్కృష్టమయిన గొప్ప భగవత్స్వరూపమగుచున్నదో=ఆకర్మను గూర్చి=అథాతో కర్మజిజ్ఞాసేతి మీమాంసాయాం=నిర్గుణానంతరము=ఆభగవంతుడు గుణసహితుడని చెప్పబడుటయే కర్మా=ఆకర్మ యద్విధము గా తెలుసుకొనవలయును=అనుమీమాంస యందు=కర్మా బ్రహ్మాస్వరూపమితి=కర్మా బ్రహ్మ స్వరూపమని భావము= కావున=అట్టి కర్మా=విశ్వమును ఆవరించుకొని। పురుషత్వమును వహించిన విశ్వకర్మా=మనస్సంకల్పమాత్రము చేత= అనేక శిరస్సులు= అనేక నేత్రములు=అనేక పాదములు=గలవ్యాపకము, వల్లనుండి—దశాంగుళ పరిమితగల రూపమును అతిక్ర

మించినవాడా యను సహస్రశబ్ధమునకు=అనంత ములగు అర్థముకావున విశ్వకర్మా అనంత నామరూపములుకలవాడని తాత్పర్యము,

మూలము,

పురుష ఏవేదగ్ంసర్వం। యద్భూతంయచ్చభవ్యం। ఉతామృతత్వస్యేశానః।యదన్నేనాతిరోహతి।ఏతావానస్యమహిమా। అతోజ్యాయాగ్శ్చపురుషః॥

పదవిభాగము,

పురుషః। ఎవ। ఇదం। సర్వం। యత్। భూతం। యత్।భవ్యం। ఉత।అమృతత్వస్య। ఈశానః।యత్। అన్నేన।అతిరోహతి। ఏతావాన్।అస్య। మహిమ।అతః। జ్యాయాన్।చ। పురుషః.

అర్థము.

పురుషఏవ। పౌరుషస్యభావః। పురుషః। నేనుచేయుచున్నాననే। పౌరుషముయొక్క।ధర్మముకావున పురుషఃఅని అర్థము। అట్టిపురుషుడువిశ్వమునకుకర్మస్వరూపుడుగావున। విశ్వమనగా పంచభూతములుఅనిఅర్థము।పంచభిస్సహావర్తతఇతిప్రపంచః॥ పంచభూతములతోప్రవర్తించుచున్న। యత్। యేప్రపంచము। భూతం=జరిగిపోయినదో। యత్=ఏప్రపంచము భవ్యం! ముందుజరుగబోవుచున్నదో। యత్।యేప్రపంచము। ఇదం। యిపుడుజరుగుచున్నదో। తత్। ఆప్రపంచవిషయములైన భూతభవిష్యద్వర్తమానకాలములున్నూ॥ అన్నేన! అన్నముఅనునిమిత్తముచేత। అ

తరో౽హతి। మిక్కిలిపొందుచున్న।ఏతావాన్। ఈప్రపంచ।ప్రజావిషయములైన జాగ్రత్స్వప్నసుషుప్త్యాద్యవస్థలున్నూ। ఉత।కర్మసంబంధములుగనుకనే। అమృతత్వస్య।ప్రపంచమోక్షమునకు। పురుషః। పురుషస్వరూపుడయిన విశ్వకర్మా। ఈశానః। ప్రభువు॥

యజుర్వేదే। విశ్వకర్మావిశాంపతిస్సనఃపశూన్పాతు సో౽స్మాన్పాతు తస్మైనమః॥

సమస్తదిక్కులకు। ప్రభువైనటువంటిఆవిశ్వకర్మా। మమ్ములను। మాపుత్రమిత్రకళత్రాదులను।మాగోవృషభాది పశువులనున్నూ। రక్షించుచున్నఆవిశ్వకర్మకొరకు।నమస్కారమును చేయుచున్నారనిఅర్థము।ప్రతిపాదించుచున్నదిగావున। ప్రపంచమోక్షమునకువిశ్వకర్మ।ప్రభువుఅనిభావము।సర్వంచ=యీజాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థాది భూతభవిష్యద్వర్తమానకాలములంతయున్నూ। అస్య। యీవిశ్వకర్మయొక్క।మహిమా।సామర్థ్యవిశేషము। అతః। ఆమహిమాతిశయము వల్లనుండి।పరం।ఉత్కృష్టమయిన। జ్యాయాన్చ।పరిపూర్ణస్వరూపుడుగా।సంద్రుక్। మిక్కిలిచూడబడుచున్నాడు.

## తాత్పర్యము.

అనంతనామరూపములుగల విశ్వకర్మ।ప్రపంచవిషయములయ్ను భూతభవిష్యద్వర్తమానకాలములున్నూ అన్నముఅనేనిమిత్తముచేతమిక్కిలి పొందుచున్న। ప్రపంచ।ప్రజావిషయములైనజాగ్రత్స్వప్నసుషుప్త్యాద్యవస్థలున్నూ।విశ్వముయొక్క కర్మసంబంధములుగనుకనే

విశ్వకర్మా।ప్రపంచ మోక్షమునకు ప్రభువు అనియును।
ఈజాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థాదిభూతభవిష్యద్వర్త
మానకాలములంతయువిశ్వకర్మయొక్క సామర్థ్యవిశేష
ములు గావున। ఈసామర్థ్యాతిశయమువల్లనుండి।ఆవిశ్వ
కర్మాబ్రహ్మవిష్ణు రుద్రేంద్రాదిత్యాది దేవతులకం
టె।అత్యధికమైనపూర్ణస్వరూపుడని తాత్పర్యము.

## మూలము

పాదోఽస్య విశ్వాభూతాని। త్రిపాదస్యామృతందివి। త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః। పాదోఽస్యేహాభవాత్పునః। తతోవిష్వఙ్వ్యక్రామత్। సాశనానశనే అభి। తస్మాద్విరాడజాయత। విరాజోఅధిపురుషః।స జాతోఅత్యరిచ్యత। పశ్చాద్భూమి మథోపురః॥

## పదవిభాగము.

పాదః।అస్య। విశ్వాభూతాని। త్రిపాత్।అస్య। అమృతం। దివి।త్రిపాత్। ఊర్ధ్వః।ఉదైత్। పురుషః।పాదః అస్య।ఇహ।అభవత్।పునః।తతః।విష్వక్। వ్యక్రామత్। సాశనానశనే। అభి।తస్మాత్। విరాట్।అజాయత। విరాజః।అధి। పురుషః।సజాతః।అత్యరిచ్యత।పశ్చాత్ భూమిం।అథః। పురః॥

## అర్థము.

పురః।ప్రజాసృష్టికిపూర్వమునందుప్రతిఫలింపచేసినపంచభూతములు।అనే। అస్య। ఈవిశ్వముయొకట అథ।క్రిందిభాగము।భూమిం। భూమిగానున్నా। ఊర్ధ్వః।ఊర్ధ్వభాగము।దివి।ఆకాశముగానున్నా।ఉదైత్।పుట్టించెను

త్రిపాత్। మిగిలిన। వాయురగ్ని రాపః। అనుమూడు
భాగములు।అమృతం నాశనరహితుడయిన పురుషః।
విశ్వకర్మా। అభవతు।త్రిగుణములుగా ప్రకాశింప జేసిన
వాడాయెనూ।అస్య।ఈకర్మయొక్క।విశ్వాభూతాని।వి
శ్వమనేవిశ్వాభూతాని।పంచభూతములను।పాదః।ఒకి
భాగమైనఆకాశము।విశ్వజ్ఞబ్రహ్మగాను।పాదః।ఒకభా
గమయినభూమి। త్వష్ట బ్రహ్మ గాను।త్రిపాత్। మిగిలి
నవాయురగ్ని రాపః। అనుమూండుభాగములు। మను।
మయ।శిల్పి। బ్రాహ్మలుగానున్ను।అభవతు।ప్రాదుర్భ
వింపచేసినవాడాయనూ।ఇతి।శిల్పశాస్త్రే। పృథివీత్వష్ట
రూపంచ। ఆపోభూ। తమయస్తథా। తేజోమనుస్స్వ
రూపంచ।వాయుశ్శిల్పితశ్చైవచ।విశ్వజ్ఞాకాశరూపంచ।
ఏకైకఃభాగసిన్నుణయః।ప్రత్యేకాంశస్వరూపాని। బ్ర
హ్మణస్స్వయముద్భవా।పంచభూతములు।మనుమయ
త్వష్టశిల్పిదైవజ్ఞ బ్రహ్మలుగా ప్రకాశించిరనిభావము;
అస్య-ఈప్రపంచమునకు।సః।ఆత్వష్ట।ప్రజాపతి।పునః।తి
రిగిన్ని।తస్మాత్।ఆవిశ్వకర్మవల్లనుండి।విరాట్।విరాట్పు
రుషుడయి । అజాయ । పృష్టైనూ । తతః। అనంతర
మునందు। ఇహ। మాయాసహితుడయి। సూత్రే।దీపా
పసరణక్రియాయాఏవ భ్రమోత్పాదితవాన్। దీపము
ననుసరించిన నీళవలెనే ఉత్పన్నమైనమాయను। పొం
దినవాడాయెను-అనిభావము। పశ్చాత్। అనంతరము।
సాశనానశనే। సాశనా।భోజనాద్వ్యవహారములుగ్గల
ప్రాణిసమూహములనూ। అనశనా। భోజనాద్వ్య

వహారములులేని।గిరినద్యాది ఋతుకాలములుమొదలుగాగల।విశ్వత్।తిర్యగాదిచరాచరములను।అభి।మిక్కిలి వ్యక్రామత్। వ్యాపింపచేసెను। విరాజో అధి।భూతములను మిక్కిలివ్యాపింపచేసిన। బ్రహ్మాండదేహముగల।పురుషః।విరాట్పురుషుడగు। త్వష్టప్రజాపతి। సజాతః। సగుణస్వరూపుడయినవిశ్వకర్మతో సమానముగా ప్రాదుర్భవించినవాడయి।అత్యరిచ్యత।అతిప్రకాశమానుడాయెను.

——*తాత్పర్యము*——

ప్రజాసృష్టియొక్కపూర్వముప్రతిఫలించినపంచభూతములనేవిశ్వముయొక్క అధోభాగముభూమిగానున్నఊర్ధ్వభాగముఆకాశముగానున్నా పుట్టించితక్కినవాయుఅగ్నిరాపః అను ౩భాగములుత్రిగుణములుగాప్రకాశింపజేశినవాడాయెను। మనుమయత్వష్ట శిల్పిదైవజ్ఞులనేపంచబ్రహ్మలుప్రత్యేకస్వరూపములుగా యేపంచభూతములుప్రకాశించుచున్నవో ఆపంచభూతములచేత।విశ్వకర్మణః అనేనామముసగుణమునకుప్రకాశించినదాయెనుఆసగుణస్వరూపుడయినవిశ్వకర్మవల్లనుండితిరిగిఆత్వష్టప్రజాపతివిరాట్పురుషుడైప్రాదుర్భవించిమాయాసహితుడై భోజనాద్వ్యవహారములుగలప్రాణిసమూహములనుభోజనాద్వ్యవహారములులేనిగిరినద్యాదిఋతుకాలములుమొదలుగాగలపశుపక్షిమృగక్రిమికీటకాదులనుమిక్కిలిప్రకాశింపచేశినవాడాయెనుచరాచరములనుమిక్కిలివ్యాపింపచేసినత్వష్టప్రజాపతి

సగుణస్వరూపముతో సమానముగా ప్రకాశించెనని తాత్పర్యము.

—※మూలము※—

యత్పురుషేణహవిషాదేవాయజ్ఞమతన్వత వసన్తోఆస్యాసీదాజ్యంగ్రీష్మఇధ్మశ్శరద్ధవిఃసప్తాస్యాసన్పరిధయఃత్రిస్సప్తసమిధఃకృతాఃదేవాయద్యజ్ఞతన్వానాః అబధ్నన్పురుషంపశుం। తంయజ్ఞంబర్హిషిప్రౌక్షన్పురుషంజాతమగ్రతః.

—※పదవిభాగము※—

యత్। పురుషేణ। హవిషా। దేవాః। యజ్ఞం। అతన్వత। వసన్తః। అస్య। ఆసీత్। ఆజ్యం। గ్రీష్మః। ఇధ్మః। శరత్। హవిః। అస్య। అసన్। పరిధయః। త్రిః। సప్త। సమిధః। కృతాః। దేవాః। యత్। యజ్ఞం। తన్వానాః। అబధ్నన్। పురుషం। పశుం। తం। యజ్ఞం। బర్హిషి। ప్రౌక్షన్। పురుషం జాతం। అగ్రతః.

—※అర్థము※—

దేవాః। దైవస్వరూపులయిన॥ యత్। ఏమనుమయత్వష్టశిల్పివిశ్వజ్ఞబ్రహ్మలు। పురుషేణ। పౌరుషత్వమనే హవిషా। హవిస్సుచేత। యజ్ఞం। సృష్టివిషయమయినమానసయజ్ఞమును। అతన్వత। సంకల్పించిరో। తత్ ఆమనుమయత్వష్టశిల్పివిశ్వజ్ఞబ్రహ్మలు। అస్య। ఈమానసయజ్ఞమునకు। వసన్తః వసన్తఋతువు। ఆజ్యం। ఘృతమనుగానున్నా। గ్రీష్మః। గ్రీష్మఋతువు। ఇధ్మః। సమిధలుగానున్నా। శరత్ = శరదృతువు। హవిః = పురోడాశము

గానున్నా। పురోడాశమనగా। మనస్సు అపరూపము
గావున।అపూపమనిభావము। అస్య।ఈప్రపంచప్రజా
సృష్టివిషయముయొక్క।సప్త।యేడయినటువంటి త్వ
క్చర్మ మేదోరుధిరమాంసమజ్జాస్థులు। పరిధయః।ప
రిధులు గానున్నా। త్రిః।మూడయినటువంటి।రజస్సత్వ
తమోగుణములు। గార్హస్థ్యావహనియ్యదక్షిణాజ్ఞులు
గానున్నా।త్రిస్సప్తః। మూడుయేళ్ళుయిరువయిఒకటి
అయినటువంటి।సమిధః। సమిధలు।ఇధ్మః।ఇధ్మముగా
త్రిస్సప్త సమిధలుఏవిఅనగా॥

శృతి॥ ద్వాదశమాసాషడర్తు వస్త్రయఇమేలో
కాః। అసావాదిత్యోబ్రహ్మైకవిగంశతిః॥

అర్థము॥ పన్నెండుమాసములు, ఆరుఋతువులు
మూడులోకములు. ఇరువైవకటి అయినటువంటివి।
ఆద్యంతప్రకాశమానుడైన విశ్వజ్ఞ బ్రహ్మస్వరూపమ
నితాత్పర్యము॥సూత్రే।బ్రహ్మాణ విధ్మమాధాసెన్॥

అసృజ।వేర్పరచబడినవారలయి। కృతాః।చేశిర।య
జుర్వేదే।మనోయజ్ఞేనకల్పితాం।యజ్ఞము।చేతమనస్సు
కల్పించబడినదనిభావము॥శిల్పశాస్త్రే।కృతేతుమానసా
సృష్టిరితి।సృష్టిమనస్సుచేత కల్పించబడినదిగావున కృత
యుగధర్మమనితాత్పర్యము॥దేవాః। దైవస్వరూపులగు
మనుమయత్వష్టశిల్పిదైవజ్ఞబ్రహ్మలు। యత్।యేకాల
మునందు। యజ్ఞం।సృష్టియజ్ఞమును।తన్వానాః।చేయ
తలచినవారలైరో।తత్।ఆకాలమునందు।పురుషం। పు
రుషసంబంధమైనపౌరుషమును। పశుం।యజ్ఞపశువును

గాను। అబధ్నన్-యూపమునందుకట్టినవారలైరి। అగ్ర
తః-విశ్వమునకంటెపూర్వము। జాతం-పొడుర్భవించిన
టువంటి। పురుషం-పౌరుషత్వమనే। తం। ఆమహత్తత్వమ
నుపశువును। బర్హిషి-యజ్ఞశాలయందు। ప్రౌక్షన్-వ
ధించి। యజ్ఞం-సృష్టియజ్ఞమును। కృతాః-చేసినవార
లు। ఆసీత్-అయిరి॥

## తాత్పర్యము.

దైవస్వరూపులగు మనుమయత్వష్ట శిల్పిదైవజ్ఞబ్ర
హ్మలు పౌరుషత్వమనేహవిస్సుచేత సృష్టివిషయమైన
మానసయజ్ఞమునుసంకల్పించినవారలయి ఈయజ్ఞము
నకు ప్రపంచపరిమాణములయిన చైత్రాదిమాసము
లు వసంతాదిఋతువులు సృష్టివిషయములయినత్వక్చ
ర్మరుధిరమేదోమాంసమజ్జాస్థులు రజస్సత్వతమోగు
ణములు ఆజ్య ఇధ్మపురోడాశాది పరిధలుగా వేర్పరచి
నవారలయి యేకాలమునందు యజ్ఞమునుచేయతలచి
రో ఆకాలమునందే పురుషసంబంధమైన పౌరుషమ
మహత్తత్వమును యూపస్తంభమునందు పశువును
బంధించి ఆమనుమయ త్వష్టశిల్పివిశ్వజ్ఞబ్రహ్మలు సృ
విషయమయినమానస యజ్ఞమునుచేసినవారలయిరి.
తాత్పర్యము.

## మూలం.

జాప త్తేనదేవా అయజంతసాధ్యాఋషయశ్చయే తస్మా
సు ద్యజ్ఞాత్సర్వహుతః సంభృతంపృషదాజ్యం పశూగ్ం
స ప్తాగ్ శ్చక్రేవాయవ్యాన్ అరణ్యాన్ గ్రామ్యాశ్చయే
ప స్మాద్యజ్ఞా త్సర్వహుతః ఋచస్సామానిజజ్ఞిరే

ఛాగ్ంశిజజ్ఞిరేతస్మాత్ యజుస్తస్మాదజాయతా౦తస్మా
దశ్వా అజాయన్త యేకేచోభయాదతః గావోహజ
జ్ఞిరేతస్మాత్ తస్మాజ్జాతా అజావయః యత్పురుషం
వ్యదధుఃకతిధావ్యకల్పయన్.

### పదవిభాగము.

తేన। దేవాః। అయజన్త। సాధ్యాః। ఋషయః। చ। యే।
తస్మాత్। యజ్ఞాత్। సర్వహుతః। సంభృతం। పృషదా
జ్యం। పశూన్। తాన్। చక్రే। వాయవ్యాన్। అరణ్యాన్
గ్రామ్యాః। చ। యే। తస్మాత్। యజ్ఞాత్। సర్వహుతః। ఋ
చః। సామాని। జజ్ఞిరే। ఛందాగ్ంసి। జజ్ఞిరే। తస్మాత్। య
జుః। తస్మాత్। అజాయత। తస్మాత్। అశ్వాః। అజాయన్త
యే। కే। చ। ఉభయాత్। అతః। గావః। హ। జజ్ఞిరే। తస్మాత్
జాతాః। అజావయః। యత్। పురుషం। వ్యదధుః। కతిధా।
వ్యకల్పయన్।.

అ. యే=యేమనుమయత్వష్ట శిల్పివిశ్వజ్ఞ బ్రహ్మలు।
నితస్మాత్=సృష్టియజ్ఞమువల్లనుండి సర్వహుతః=సర్వ
ఎతాపి ఋతువులు మొదలుగాఁగల సమస్తమును యొ
జుర్వేక్షాలుత=హోమమును। అయజంత=చేసిరో। త
స్మాత్=మనుమయత్వష్ట శిల్పిదైవజ్ఞ బ్రహ్మలవల్ల
నుండి ఋచః=ఋగ్వేదము మొదలుగాఁగల। యజుః=
యజుర్వేదము సామాని=సామాథర్వణప్రణవమ్ముల
నెడియిరు వేదములు। ఛందాగ్ంసి। గాయత్రి। త్రిష్టు
మ్జగతీ। అనుష్టుప్। పంక్తిః। అనుఅయిదుఛందస్సులు। వా
తలచ్యాన్ ప్రాణోపానవ్యానోదాన సమానసప్రా
రుషగ

ణములనే ఐదువాయువులు జజ్ఞిరే= ప్రకాశించినవా
యును యే=యేవి ఋషయస్త్వష్టృశిల్పిదైవజ్ఞబ్రహ్మలును స
ర్వహుతః—సర్వ-మహత్త్వాదిబుద్ధులుకలమహులుమొ
దలుగాగలసమస్తము యొక్క-హుతః-హోమమును।
చక్రే-చేశిరో। తస్మాద్యజ్ఞాత్-ఆయజ్ఞమువల్లనుండి। తే
న-విరాట్పురుషుడగు ఆత్వష్టప్రజాపతిచేత। ఋషయః-
మరీచిఅత్రిఆంగిరసపులస్త్య పులహాపౌలస్త్యకస్యపద
క్షుకగుగుటః అనువప్రబ్రహ్మలు। సాధ్యాః-కన్నైర కిం
పురుషసిద్ధ సాధ్యాది। దేవాః-త్రయస్త్రింశత్కోటి దేవ
తులు అజాయత-ప్రాదుర్భవించబడిరి॥ యజుర్వేదే॥
యో దేవానాంనామధాః-యత్త్వష్టప్రజాపతి దేవతుల
యొక్క నామములనుధరించుచుండెనో ఆత్వష్టప్రజా
పతిచేతమున్నై మూడుకోట్లదేవతులు సృజించబడిరని
భావము॥ తస్మాత్-ఆవిరాట్పురుషుడగుత్వష్టప్రజాప
తివల్లనుండి। పృషదాజ్యం। పృషత్-పాలు! ఆజ్యం-నె
య్యి। సంభృతం-సంపాదించుటనుగూర్చి। పశూన్-ప
శువులనున్నూ। అరణ్యాన్=అరణ్యములనున్నూ। గ్రా
మ్యాః-గ్రామములనున్నూ। జాతాః=కలుగచేసెను॥
తస్మాత్-ఆవిరాట్పురుషుడగు త్వష్టప్రజాపతివల్లనుం
డి। గావః-గోవులున్నూ। అశ్వాః-గుర్రములున్నూ। అ
జావయః। అజా-మేకలున్నూ। అవయః-గొర్రెలు
న్నూ। తాన్-దేవతలు మొదలుగాగల తిర్యగ్మానవాది
సమస్తజంతువులున్నూ। జాతాః-పుట్టెను। యే-యేరూ
పములుభిన్నములుగా। అజాయన్త-పుట్టినవో। కేచ-
రూపములన్నియు। ఉభయాదతః-స్త్రీపురుష ద్వంద్వ

ములుగా। జజ్ఞిరే-ప్రకాశించినవాయను॥ యజుర్వేదే॥ త్వష్టాహ వై పశూనాంమిధునానాం రూపకృద్రూపమేవ పశుషుదధాతి॥ త్వష్ట ప్రజాపతిఅన్యోన్యే దేవతిర్యగ్మానవాదిపశువులయొక్క స్త్రీపురుషద్వంద్వములయొక్క రూపములను చేసి త్వష్టప్రజాపతి ఆరూపములనన్యోన్యేతరిగియిచ్చుచున్నాడనిభావము॥ యత్-సగుణస్వరూపుడగు యేవిశ్వకర్మ। కతిధా-అనేకభిన్నములుగా। వ్యకల్పయన్-సంకల్పించెనో।సః-ఆసగుణస్వరూపుడైనవిశ్వకర్మ। పురుషం-త్వష్టప్రజాపతిని విరాట్పురుషునిగాను॥యజుర్వేదే॥ త్వష్టారూపాణామధిపతిరితి। త్వష్ట-సకలరూపములకుఅధిపతిగావున ఈలాగున వేదమునందుచెప్పుటవల్లనుండె। ప్రజానాంపతిః। ప్రజాపతిః-ప్రజలకుప్రభువుగనుక త్వష్టప్రజాపతిఅని అర్థము॥ వ్యదధుః-ఆప్రజాపతినిపుట్టించినవాడై। జజ్ఞిరే-సగుణస్వరూపుడైనవిశ్వకర్మ ప్రకాశించినవాడాయెను॥

తాత్పర్యము॥ యే మనుమయత్వష్టశిల్పివిశ్వజ్ఞబ్రహ్మలుసృష్టియజ్ఞమువల్లనుండిమహాతత్వాదిఋతుకాలములు మొదలుగాగల సమస్తమును హోమమునుచేయుచుండిరో ఆమనుమయత్వష్టశిల్పివిశ్వజ్ఞబ్రహ్మలవల్లనుండె ఋగ్యజుస్సామాథర్వణప్రణవములనెడి అయిదువేదములున్ను గాయత్రీ త్రిష్టుప్ జగతి అనుష్టుప్ పఙ్క్తిఅనుఅయిదుఛందస్సులున్ను ప్రాణోపానవ్యానోదానసమానస ప్రాణములనె పంచప్రాణవాయువులున్ను ప్రకాశించెను॥ యేమనుమయత్వష్టశిల్పివిశ్వజ్ఞబ్రహ్మలు వసన్తాది ఋతుకాలములు మొదలుగాగల

సమస్తమును హోమమును చేసినో ఆయజ్ఞమువల్లనుం
డివిరాట్పురుషుడగు త్వష్టప్రజాపతిచేతసాధ్యులుమొ
దలుగాగలను పైమూడుకోట్లదేవతలున్ను కశ్యప
అత్రి అంగీరస పులస్త్య పులహా పౌలస్త్య దక్షక వగీ
చ్యాది బ్రహ్మఋషులున్ను సృష్టించబడిరి॥ ఆత్వష్టప్ర
జాపతిచేతభోగ్యపదార్థములగు పాలు, నెయ్యి సం
పాదించుటకొరకు పశువులను అరణ్యములను గ్రామ
ములనున్ను సృజించబడెను॥ ఆత్వష్టప్రజాపతివల్లనుం
డి గుఱ్ఱములున్ను గోవులున్ను మేకలున్ను గొర్రెలు
న్ను సృజించబడెను॥ విశ్వమునకుకర్మస్వరూపమగుస
గుణమునందు సంకల్పమైనవిశ్వమును అనేకభిన్నరూ
పములుగా స్త్రీపురుషద్వంద్వములను ప్రతిఫలింపచేసి
నత్వష్టప్రజాపతిని ప్రపంచమునకు విరాట్పురుషునిగా
ప్రాదుర్భవింపచేసి తానుఆప్రపంచప్రాణులయందు
ప్రాణవస్వరూపేణ ప్రకాశించినవాడాయనని తాత్ప
ర్యము॥

మూలము॥ ముఖంకిమస్యకౌబాహూ। కావూరూ
పాదావుచ్యతే।బ్రాహ్మణోస్యముఖమాసీత్। బాహూ
రాజన్యఃకృతః। ఊరూతదస్యయద్వైశ్యః।పద్భ్యాగ్ం
శూద్రోఅజాయత। చంద్రమామనసోజాతః చక్షో
స్సూర్యోఅజాయత। ముఖాదింద్రశ్చాగ్నిశ్చ ప్రాణా
ద్వాయురజాయత। నాభ్యాఆసీదన్తరిక్షం। శీర్ష్ణోద్యౌ
స్సమవర్తత। పద్భ్యాంభూమిర్దిశశ్శ్రోత్రాత్। తథా
లోకాగ్ంఅకల్పయన్॥

పదవిభాగము॥ ముఖం। కిం। అస్య। కౌ। బాహూ

కౌ। ఊరూ। పాదౌ। ఉచ్యతే। బ్రాహ్మణః। అస్య। ముఖం। ఆసీత్। బాహూ। రాజన్యః। కృతః। ఊరూ। తత్। అస్య। యత్। వైశ్యః। పద్భ్యాం। శూద్రః। అజాయత చంద్రమాః। మనసః। జాతః। చక్షోః। సూర్యః। అజాయత। ముఖాత్। ఇంద్రః। చ। అగ్నిః। చ। ప్రాణాత్। వాయుః। అజాయత। నాభ్యాః। ఆసీత్। అంతరిక్షం। శీర్ష్ణః। ద్యౌః। సమవర్తత। పద్భ్యాం। భూమిః। దిశః। శ్రోత్రాత్। తథా। లోకాన్। అకల్పయన్॥

అర్థము—అస్య-యీవిశ్వమునకు కర్మస్వరూపుడగు సగుణబ్రహ్మకు। ముఖం-ముఖములు। కిం-యేవి। బాహూ-భుజములు। కౌ-యేవి। ఊరూ- ఊరువులు। కౌ-యేవి। ముఖబాహూరుపాదములు ఏవి-యేవి। అనునీ ప్రశ్న। భవిష్యత్కాలమయినది కావున యీభూతభవిష్యద్వర్తమానధర్మములను తెలియచేయుచున్న వేదములువిశ్వమునకు కర్మస్వరూపములు గనక- అట్టివిశ్వకర్మకు దిక్కులే ముఖములు। ఆకాశమె శిరస్సు- రుద్రుడే। హృదయము- విష్ణే। భుజములు- ప్రజాపతే। ఊరువులు। భూమె- పాదములు। ఇంద్రాగ్నిసూర్యచంద్రులె- అవయవములు। యీవిధముగా- ఉచ్యతే। వేదములయందు చెప్పుచున్న। దిశః- ప్రాగాదిఊర్ధ్వపర్యంతమయిన అయిదుదిక్కులు। ముఖం- ముఖములుగా। ఆసీత్- ఆయెను తస్మాత్- ఆముఖమువల్లనుండి। ఇంద్రః-ఇంద్రుడున్ను అగ్నిః- అగ్నిహోత్రుడున్ను। మనసః- మనస్సువల్లనుండి। చంద్రమాః-చంద్రుడున్ను। చక్షోః- నేత్రములవల్లనుండి। సూర్యః- సూర్యుడున్ను। ప్రాణాత్-ప్రాణము.

వల్లనుండి। వాయుః- ప్రాణవాయువున్ను। నాభ్యాః నాభివల్లనుండి। అంతరిక్షం- ఆకాశమున్ను। శీర్ష్ణః శిరస్సువల్లనుండి। ద్యౌః-స్వర్గమున్ను। పద్భ్యాం-పాదములవల్లనుండి। భూమిః- భూమియున్ను। శ్రోత్రాత్- శ్రోత్రములవల్లనుండి। దిశః- దిక్కులున్ను। అజాయత-ప్రాదుర్భవించెను। అస్య- యీఅవయవములుగల విశ్వకర్మయొక్క। ముఖాత్-ప్రాగ్దిఙ్ముఖమువల్లనుండి।జాతః- ప్రాదుర్భవించిన। సానగః- సానగఋషి। బ్రాహ్మణః- బ్రాహ్మణుడు। ఆసీత్- ఆయెను। యజుర్వేదే॥ ప్రాచీదిశాంవసన్త ఋతూనామగ్నిర్దేవతా బ్రహ్మద్రవిణంత్రివృత్స్తోమస్సపంచదశవర్తనిస్త్రియావిర్వయఃకృతమయానాంపురోవాతో వాతస్సానగఋషిః॥ అస్య-యీవిశ్వకర్మయొక్క। ముఖాత్-దక్షిణదిఙ్ముఖమువల్లనుండి। జాతః- ప్రాదుర్భవించిన। సనాతనః-సనాతనఋషి। బ్రాహ్మణః- బ్రాహ్మణుడు ఆసీత్-ఆయెను॥ యజుర్వేదే॥ దక్షిణాదిశాం- గ్రీష్మఋతునామింద్రో దేవతా క్షత్రంద్రవిణంపంచదశస్తోమస్ససప్తదశవర్తనిర్దిత్యవాడ్వయస్త్రేతాయానాం దక్షిణాద్వాతో వాతస్సనాతనఋషిః॥ అస్య-యీవిశ్వకర్మయొక్క। ముఖాత్- పశ్చిమదిఙ్ముఖమువల్లనుండి। జాతః- ప్రాదుర్భవించిన। అహంభువనః- అహంభువనఋషి। బ్రాహ్మణః-బ్రాహ్మణుడు।ఆసీత్-ఆయెను।యజుర్వేదే॥ ప్రతీచీదిశాంవర్షాఋతూనాం విశ్వేదేవా దేవతావిట్। ద్రవిణగ్ంసప్తదశస్తోమస్సఉ ఏకవింశవర్తనిస్త్రివత్సోవయోద్వాపరోయానాంపశ్చాద్వాత

తోవాతోఅహాభువనఋషిః॥

అస్య-యీవిశ్వకర్మయొక్క। ముఖాత్-ఉత్తరదిఙ్ముఖమువల్లనుండి। జాతః- ప్రాదుర్భవించిన। ప్రత్నః- ప్రత్నఋషి। బ్రాహ్మణః- బ్రాహ్మణుడు। ఆసీత్-ఆయెను॥యజుర్వేదే॥ ఉదీచీదిశాగ్ంశరదృతూనాం మిత్రావరుణౌ దేవ తాపుష్టద్రవిణ మేకవిగ్ంశ స్తోమస్సడుత్రి నవవర్తనిస్తుర్యవాడ్వయ ఆస్యం దోయానాముత్తరాద్యాతోవాతః ప్రత్నఋషిః॥ అస్య-యీవిశ్వకర్మయొక్క। ముఖాత్- ఊర్ధ్వదిఙ్ముఖమువల్లనుండి। జాతః-ప్రాదుర్భవించిన। సుపర్ణః-సుపర్ణఋషి। బ్రాహ్మణః-బ్రాహ్మణుడు। ఆసీత్-ఆయెను॥యజుర్వేదే॥ ఊర్ధ్వాదిశాగ్ంహేమంతశిశిరాఋతూనాంబృహస్పతిర్దైవతావర్చో ద్రవిణంత్రిణవస్తోమస్సఉత్ర యస్త్రిగ్ంశవర్తనిఃత్వష్టవాడ్వయోభిభూరయానాం। విష్వగ్వాతోవాతస్సుపర్ణఋషిః॥ అయోనిసంభవులయినయీసానగ। స-నాతన। అహాభువన- ప్రత్న- సుపర్ణః॥ అనేపంచబ్రహ్మఋషులు॥ అస్య- యీప్రపంచమునకు। సృష్టి- స్థితి। లయము- తిరోధానము। అనుగ్రహములనెకర్మస్వరూపులనిభావము॥ శిల్పశాస్త్రే॥ బ్రహ్మణోవదనాజ్జాతోబ్రాహ్మణఃపరికీర్తితః-బ్రహ్మణోతేజసాశ్చైవబ్రహ్మణోబ్రహ్మకర్మణా॥ బ్రహ్మవంశోబ్రాహ్మణశ్చ- నాన్యథాబ్రాహ్మణోభవేత్॥ హ్మముఖోత్పన్నులు బ్రాహ్మణులు। ఆబ్రహ్మవంశ్యులుబ్రాహ్మణులుగాని అన్యులుబ్రాహ్మణులు కానేరని తాత్పర్యము॥ అస్య- యీవిశ్వకర్మ యొక్క।

బాహూ-భుజములవల్లనుండి। రాజన్యః- రాజులు।కృ
తః-ప్రాదుర్భవించిరి। అస్య- యీవిశ్వకర్మయొక్క।
ఊరూ-తొడలవల్లనుండి। వైశ్యః- వైశ్యులు। కృతః-
ప్రాదుర్భవించిరి। అస్య- యీవిశ్వకర్మయొక్క।
ద్భ్యాం-పాదములవల్లనుండి। శూద్రః- శూద్రులు। అ
జాయత-ప్రాదుర్భవించిరి।తథా-ఆవిధముగా। యత్
యేవిశ్వకర్మా। లోకాన్- సమస్తలోకములను। అక
ల్పయన్-సంకల్పించబడెనో। తత్- ఆలోకములయం
దంతా విశ్వకర్మా।సమవర్తతా। సమానముగా ప్రవ
ర్తించుచుండెను॥

## తాత్పర్యము.

జగద్వ్యాపకుడైనవిశ్వకర్మపృథివిఆకాశముదిక్కు-
లుఇంద్రాగ్నిసూర్యచంద్రులు మొదలుగాగలలోకము
లనుసంకల్పించి సంకల్పించినఆసమస్తలోకములయం
దుతానుప్రణవస్వరూపేణసమానముగా ప్రవర్తిం
చుచున్నట్టి పరమాత్మస్వరూపుడగు విశ్వకర్మకు ముఖం
బాహూరు పాదములుఏవియేవిఅను నీప్రశ్నభవిష్య
త్కాలముకావున భూతభవిష్యద్వర్తమానములను
తెలియచేయుచున్న వేదస్వరూపములగు మనుమయ
త్వష్టశిల్పిదైవజ్ఞబ్రహ్మలు ఆవిశ్వకర్మయొక్క శిరస్సు
ఆకాశము, భుజములు, విష్ణు,హృదయము, రుద్రుడు
తొడలు,ప్రజాపతి, పాదములు, భూమి, ఇంద్రాగ్ని
సూర్యచంద్రులు, అవయవములుఅనిచెప్పి ఆఅవయవ
ములలోముఖబాహూరూ పాదములవల్లనుండి।బ్రా
హ్మణ,క్షత్రియ, వైశ్య,శూద్రులు; అనునాలుగువర్ణ

ములు ప్రాదుర్భవించినవి అనిచెప్పిరి కర్మస్వరూపుడ
యినసగుణుడు విశ్వవ్యాపకుడు కావున ఆవిశ్వకర్మ
చే సంకల్పించబడిన సమస్తలోకములు వృద్ధిపొందు
టకు గృహాలయ ఉదకుంభ వేదికా యజ్ఞపాత్రమాం
గల్యాది సృష్టికర్మలకాధ్యక్షులు యిన బ్రహ్మముఖోత్ప
న్నులే బ్రాహ్మణులు లోకములయొక్క దుష్టనిగ్రహశి
ష్టపరిపాలన చేయుభుజోత్పన్నులే రాజులు॥ లోక
ములకు పరిమాణములయిన క్రయవిక్రయములు చే
యు ఊరూత్పన్నులె వైశ్యులు॥ లోకములయొక్క స
స్యాధారములయిన కృషిగోరక్షణచేయు పాదోత్ప
న్నులె శూద్రులు॥ కావున బ్రహ్మవంశజులయిన బ్రాహ్మ
ణులు గాక తక్కిన క్షత్రియ వైశ్య శూద్రులలో యేపురు
షుడయినను జ్ఞానముచే కర్మతత్వమును తెలుసుకున్న బ్ర
హ్మజ్ఞాని బ్రహ్మవేత్త గాని బ్రాహ్మణుడు కానేరడు
అని తాత్పర్యము॥ (మూలమ్.)

వేదాహమేతం పురుషం మహాన్తం ఆదిత్యవర్ణం త
మసస్తు పారె సర్వాణిరూపాణివిచిత్యధీరః నామాని
కృత్వాభివదన్యదాస్తే ధాతాపురస్తాద్యముదాజహార
శక్రః ప్రవిద్వాన్ ప్రదిశశ్చతస్రః తమేవం విద్వా
నమృత ఇహభవతి నాన్యః పంథా అయనాయ విద్యతే
యజ్ఞేన యజ్ఞమయజంత దేవాః తానిధర్మాణి ప్రథ
మాన్యాసన్ తేహనాకం మహిమానస్సచంతె యత్ర
పూర్వేసాధ్యాస్సంతి దేవాః॥

పదవిభాగము.

వేద। అహం।ఏతం। పురుషం। మహాన్తం। ఆదిత్యవ

ర్ణం।తమసః। తు।పారే। సర్వాణి। భూతాణి। విచిత్య। ధీరః। నామాని।కృత్వా। అభివదన్। యత్। ఆస్తే। ధాతా। పురస్తాత్। యం। ఉదాజహార। శక్రః।ప్రవిద్వాన్।ప్రదిశః। చతస్రః। తం। ఏవం। విద్వాన్। అమృతః। ఇహ। భవతి। అన్యః। పంథాః। అయనాయ। విద్యతే। యజ్ఞేన। యజ్ఞం। అయజంత। దేవాః। తాని।ధర్మాణి। ప్రథమాని। ఆసన్। తే। ఇహ॥ నాకం। మహిమానః॥ సచంతే। యత్ర।పూర్వే। సాధ్యాః। సంతి। దేవాః॥

అర్థము॥ ధీరః-మహాత్మస్వరూపుడైన। యత్-యే విశ్వకర్మ। సర్వాణి-సమస్తమున్నయిన। రూపాణి-స్థావరజంగమాదిరూపములను।విచింత్యా-అనేకచిత్రములుగాసృజించి। నామాని-నామములను।కృత్వా-చేసినవాడై। అభివదన్-స్థూలసూక్ష్మములయందంతట వ్యాపించి। ఆస్తే-వుండెను॥ తత్-ఆసగుణస్వరూపుడగు। పురుషం-విశ్వకర్మను। మహాంతం-అత్యధికముగా ఆదిత్యవర్ణం-సూర్యప్రకాశమానమువలెనే। అహం-నేను। వేద-తెలుసుకొనుచున్నాను॥ ధాతా-ప్రపంచోత్పత్తికారణుడైనట్టివిశ్వకర్మ। తమసస్సుపారే-అజ్ఞానాంధకారముకుఆవల। వర్తతే-ప్రకాశించుచున్న। యం,యేవిశ్వకర్మనుగూర్చి। శక్రః-దేవేంద్రుడు। ఉదాజహార-నేను తెలుసుకొనుచున్నానని పలికెనో।యేవం యీవిధముగాపలికిన। తం-ఆవిశ్వకర్మను। చతస్రః-నాలుగుఅయిన। ప్రదిశః-దిక్కులయందున్న। దేవాః-దేవతలు। విద్వాన్-తెలుసుకొన్నవారై। ఇహ-యీ

జన్మయందు। అమృతాః-చిరకాలజీవులు। భవతి-అవుతున్నారు॥ దేవాః-చిరకాలజీవులయిన। ఆయింద్రాదిదేవతులు। మహిమానః। ఆభగవంతుని మహిమవల్లనుండి। నాకం-స్వర్గమును।సచంతే పొందుచున్నారు పూర్వే-దేవతులకంటె ప్రాచీనులయిన। తే-ఆమనుమయత్వష్టశిల్పివిశ్వజ్ఞబ్రహ్మసంబంధులయినబ్రాహ్మణులు। యజ్ఞేన-జ్యోతిష్టోమాద్యజ్ఞములచేత। యజ్ఞస్వరూపుడయినవిశ్వకర్మను। అయజంత-పూజించి।ఇహ-యీజన్మయందు। పతం-యీవిశ్వమునకు కర్మస్వరూపుడైనభగవంతుని। పురస్తాత్-ముందుగా। సచంతే-ఐక్యమునుపొందుచున్నారు॥ విద్యారణ్యోవాచ॥ దేవతానామగ్రేసరత్వేన। ప్రథమాహవిరాణ్నాన్యపదధాతి। విశ్వకర్మసమస్తదేవతులకు అగ్రేసరుడగుటచాతపురోడాశాదిహవిస్సులనుసమర్పించితిరిగిఆవిశ్వకర్మయందైక్యమవుతున్నారనిభావము॥ అయనాయ, మోక్షముకొరకు। అన్యాః-మరివకటైనా పంథాః-మార్గము। నవిద్యతే-లేదు। సాధ్యాః-ప్రపంచసాధనములగు ధర్మాణి-ఆసృష్టిస్థితిలయతిరోభావానుగ్రహమనేకర్మలు। యత్ర-యేప్రపంచమందు। సంతి-కలవో। తత్ర-ఆప్రపంచమందు। ప్రథమాః-ముఖ్యులై। అసన్-అయెను।

తాత్పర్యము॥ మహత్తత్వస్వరూపుడైన యేవిశ్వకర్మా। అనంతరూపనామములనుసంకల్పించి తాను సంకల్పించినరూపములయందంతటా ప్రణవరూపేణ వ్యాపించినవాడాయనో।ఆసగుణస్వరూపుడగుఆవిశ్వ

కర్మను। మిక్కిలి సూర్యప్రకాశమానమైన తేజస్సునువ
లెనే। నేను తెలుసుకొనుచున్నాను। ప్రపంచోత్పత్తికా
రణుడయినవిశ్వకర్మ।అంధకారముయొక్క-ఆవలపూ
ర్ణప్రకాశమానుడై ప్రవర్తించుచుండెను। యం। అం
ధకారమునకుఆవలప్రవర్తించుచున్న ఏవిశ్వకర్మనుకూ
ర్చి దేవేంద్రుడు నేను తెల్సుకొనుచున్నాను అనిపలికె
నో ఆవిశ్వకర్మను చతుర్దిక్కులలోపల వున్నముప్పై
మూడుకోట్ల దేవతలు తెలుసుకొన్నవారై యీ జన్మ
యందేచిరకాలజీవులు అవుతూ వున్నారు చిరకాలజీ
వులయినఆఇంద్రాది దేవతులు ఆజగద్రక్షకునియొక్క
మహిమవలన స్వర్గమునుపొందినవారలుఅయిరి॥ ఆ
దేవతులకంటెముందు ప్రాదుర్భవులయినమనుమయ
త్వష్టశిల్పివిశ్వజ్ఞబ్రహ్మసంబంధులయిన సానగ, సనా
తన, అహభువన, ప్రత్న, సుపర్ణ, బ్రహ్మ,ఋషిగో
త్రజులగుబ్రాహ్మణులుజ్యోతిష్టోమాతిరాత్రాప్తోర్యామ
సాంతపన వాజిపేయాద్యజ్ఞములచేత యజ్ఞస్వరూపు
డగువిశ్వకర్మనుపూజించి యీజన్మయందె ముందుగా
విశ్వమునకుకర్మస్వరూపుడైన భగవంతునియం దైక్య
మునుపొందుచున్నారు॥ విశ్వమును సృజించి పోషించు
చున్నవిశ్వకర్మ స్వరూపుడగునట్టి భగవంతునిపూజిం
చుటకంటె మోక్షమునకు వేరె మరివకమార్గము లేదని
తాత్పర్యము॥

మూలమ్॥ అద్భ్యస్సంభూతః పృథివ్యై రసాచ్చ। వి
శ్వకర్మణస్స మవర్తతాధి। తస్యత్వష్టా విదధ ద్రూప
మేతి। తత్పురుషస్య విశ్వమాజానమగ్రే। వేదాహమే

తంపురుషంమహాన్తం। ఆదిత్యవర్ణంతమసః పరస్తాత్ ।త
మేవంవిద్వానమృతఇహభవతి। నాన్యః పంథావిద్యతే అ
యానాయ।ప్రజాపతిశ్చరతిగర్భేఅంతః। అజాయమా
నోబహుధావిజాయతే॥

పదవిభాగము॥ అద్భ్యః। సంభూతః। పృథివ్యై।
రసాత్। చ। విశ్వకర్మణః। సమవర్తత। అధి। తస్య।
త్వష్టా। విదధత్। రూపం। ఏతి। తత్। పురుషస్య। వి
శ్వం। అజానం। అగ్రే। వేద। అహం। ఏతం। పురుషం।
మహాన్తం। ఆదిత్యవర్ణం। తమసః। పరస్తాత్। తం। ఏ
వం॥ విద్వాన్। అమృతః। ఇహ। భవతి। న। అన్యః।
పంథాః। విద్యతే। అయనాయ। ప్రజాపతిః। చరతి।
గర్భే। అంతః। అజాయమానః। బహుధా। విజాయతే॥

అర్థము॥ అద్భ్యః=ఉదకములవల్లనుండి। పృథివి=
భూమి। సంభూతః=పుట్టెను। తైత్తిరియే॥ఆకాశస్సం
భూతః। ఆకాశాద్వాయుః। వాయోరగ్నిః। అగ్నేరా
పః। అద్భ్యః పృథివీతి। ఆకాశమునుండివాయువ,వాయు
వనుండిఅగ్ని, అగ్నివల్లనుండిఉదకము, ఉదకమువల్ల
నుండిభూమి పుట్టినవనిభావము॥ ఆకాశంఅనుశబ్దము
నకు పుత్తరపదమైనసంభూతఃఅనువాక్యము ఆపఃఅను
శబ్దమునకుపరమందుచెప్పడమువల్లనుండి భూతః-గతో
మైనఆకాశము, వాయువ, అగ్ని, యీమూడుభూ
తములకు।సం।అనెవుపసర్గఅధ్యాహారమగుటచేత
పృథివ్యైః। పృథివ్యాది పంచభూతములు। సంభూతః-
పుట్టినవనిఅర్థము॥ కావునదైవజ్ఞస్మృతౌ॥ భూతాన్య
త్రైతికర్మాచ।భూతావిశ్వాస్యతేసుతాః। తానియాన

యనంపూర్వం। త్రైస్సృతో విశ్వకర్మణః॥ ఆపరమా
త్మా ఆపంచభూతములచేత విశ్వకర్మణః అనిచెప్పబ
డుతూవున్నాడు॥పాణినిసూత్రె॥విశ్వంకర్మణామిత్యేక
దేశసమాసే నైవకర్మశబ్దశక్తిస్వభావాత్తస్య కర్మసు
బహుత్వస్థితమపి ఇత్యకారాన్తః పుంలింగైకవచనా
ర్థమేవ ప్రసిద్ధం॥ విశ్వముకర్మలోపలది కావునఏకదే
శసమాసముచేత కర్మశబ్దముయొక్క స్వభావ సామ
ర్థ్యమువల్లనుండి ఆకర్మశబ్దమునకు బహుత్వమువుండి
నప్పటికి విశ్వకర్మణః అని అకారాన్తఃపుంలింగైకవ
చనముప్రసిద్ధము కావున ఆపరమాత్మావిశ్వకర్మణః।
అనే నామముచేత రసాచ్చ-ద్రవపదార్థమగుక్షీరమం
దున్నఘృతమువలెనే భూతములయందుఅధిసమవర్త
తా-మిక్కిలిప్రకాశించినవాడాయను। త్వష్టా-తృతీయ
పుత్రుడైన త్వష్టప్రజాపతి॥ యజుర్వేదే॥ త్రివచ్ఛోవ
యోద్వాపరో యానాంపశ్చాద్వాతోవాతో అహ
భువనఋషిః। విద్యారణ్యోవాచ॥ ఏతశ్శ్రుతివచనేన
వచ్ఛశబ్దాః పుత్రవాచకాః ఏవపుత్రరిత్యర్థః। త్రయోవచ్ఛః య
స్యాసఃత్రివచ్ఛః। అత్రచాస్మిన్నాదౌస్యముఖమాసీదిత్యు
క్తప్రమాణేనప్రతీచిముఖోత్పన్నస్యఅహభువనబ్రహ్మ
ఋషేఃవయోఏవసాధనవత్సరిత్యర్థః। ద్వా। అప
రః। ద్వాపరః। తేషాంఅయానాంసాధనవత్సరాణాం
వయోరూపేణ ప్రజాస్సృష్టేచ్ఛమానస్సన్। త్వష్టబ్ర
హ్మాఖ్యేనపాద్రిదుర్భూతత్వాత్॥ త్వష్టప్రజాపతి మూ
డవకొమారుడుఅనిఅర్థము। యేత్వష్టప్రజాపతి పరబ్ర
హ్మకు మూడవకుమారుడో ఆకొమారుడు త్రివచ్ఛః।

అనిచెప్పబడుతూవున్నాడు॥ యిచ్చట బ్రహ్మఋషులు బ్రహ్మముఖమందుపుట్టినారనే ప్రమాణముచేత సానగ సనాతన అనేబ్రహ్మఋషులయొక్క అనంతరముపశ్చిమదిఙ్ముఖమునందుదయించిన అహాభువనబ్రహ్మఋషియొక్క రూపము పదునెనిమిదిమాసములవయోరూపము అనిఅర్థము కావునఆవయోరూపముతో స్థావరజంగమాదిసమస్తప్రజలను సృష్టించవలెననే ఇచ్ఛకలివాడవుకుంచున్న త్వష్టబ్రహ్మఅనేనామముచేత ప్రాదుర్భవించడమువల్లనుండి। తస్య-ఆసగుణస్వరూపుడయినవిశ్వకర్మయొక్క। రూపం-చరాచర సహితమైన చతుర్దశభువనరూపమును। విదధత్-పొందెను।తత్పురుషస్య-ఆత్వష్టప్రజాపతిఅనేవిరాట్పురుషునికి। అగ్రే-సృష్ట్యాదియందు। విశ్వం-దేవతిర్యగ్మానవాదిసమస్తజగత్తు। అజానం-పుట్టెను। ఏతం-యీసగుణస్వరూపమైన। పురుషం-విరాట్పురుషుడగుత్వష్టప్రజాపతిని। మహాన్తం-అత్యధికముగా।ఆదిత్యవర్ణం-సూర్యప్రకాశమానమైనతేజస్సువలెనె। అహం నేను। వేదా-తెలుసుకుంటూవున్నాను। ఏతిచ-ప్రపంచమును పొందుచున్న త్వష్టప్రజాపతి। తమసః-చీకటియొక్క। పరస్తాత్-ఆవలి। వర్తతే-పూర్ణవెన్నెలవలెనే ప్రకాశించుచున్నాడు। తం-ఆత్వష్టప్రజాపతిని। ఏవం-ఈప్రకారముగా। విద్వాన్-తెలుసుకొనినపురుషుడు। ఇహ-ఈజన్మయందే। అమృతః-మరణములేనివాడై। భవతి-అవుతూ వున్నాడు। అయనాయ-మోక్షముకొరకు। అన్యః-మరివకటిఅయిన। పంథాః। మార్గము। నవిద్యతే-లేదు। గ

గర్భే-ప్రపంచమునందు। అంతః-లోపల। ప్రజాపతిః-త్వష్టప్రజాపతి। చరతి-చలించుచున్నవాఁడవుచుండును। అజాయమానః-అయోనిసంభవుఁడైనవాఁడై। బహుధా-అనేకభిన్నములుగా స్త్రీపురుషరూపములను। విజాయతే-పుట్టించెను॥

తాత్పర్యము॥ జగద్వ్యాపకుఁడైన విశ్వకర్మ వల్లనుండి ఆకాశముపుట్టినదనిన్ని ఆకాశమువల్లనుండివాయువు, అగ్ని, ఉదకము, భూమి, యీనాలుగుభూతములుపుట్టినవిఅనిన్ని, విశ్వరూపుఁడు మొదలుగాగలబ్రహ్మఋషులుచెప్పుతూవున్నారు॥ యిచ్చోట వుదకమువల్లనుండిభూమి పుట్టినదనిచెప్పడమువలన యీరెండుభూతములచేత ప్రపంచసృష్టి కానేరదు కావునసంభూతః అనుధాయవల్లనుండి అయిదుభూతములుపుట్టుచున్నవిఅని యెటులచెప్పబడుచున్నారో అటువలెనే పంచభూతములతోకూడుకున్న ప్రపంచమే దేహముగాగలవిశ్వకర్మయొక్క పశ్చిమముఖమునందుదయించిన తృతీయపుత్రుండైన అహంభువనబ్రహ్మఋషి పితృరూపమైనప్రపంచమే దేహముగాగలవిరాట్పుత్రుఁడై ప్రజలనుసృష్టించవలెననే ఇచ్ఛకలవాఁడుఅవుచుండును త్వష్ట్రప్రజాపతినామముచే ప్రకాశించినవాఁడాయెను॥ ఆ త్వష్టప్రజాపతి స్త్రీపురుషద్వంద్వములుగా అనేకభిన్నరూపములతో దేవ మానవ తిర్యగాది చరాచరమును పుట్టించినవాఁడాయెను॥ కర్మలోపల విశ్వమెటుల చలించుచున్నదో విశ్వమనే గర్భమునందటుల చెలించుచున్న విశ్వకర్మస్వరూపుఁడగు త్వష్టప్రజాపతిని అజ్ఞా

నాంధకారముయొక్క ఆవలమిక్కిలి ప్రకాశించుచున్న బ్రహ్మతేజస్సునువలెనే సృజించినసమస్తప్రజలలోనే పురుషుడు నేనుతెలుసుకొనుచున్నానుఅనే ఆపురుషుడుయీజన్మయందె నాశరహితమైన మోక్షప్రాప్తిపొందుతూవున్నాడు॥ అట్టిమోక్షముకొరకు ప్రపంచప్రజలు జన్మయొక్కకర్మను తెలుసుకొనుటకంటె వేరేవిధమైన మార్గములేదనితాత్పర్యము॥

**మూలమ్॥** తస్యధీరాఃపరిజానంతియోనిం। మరీచీనాం పదమిచ్ఛంతివేధసః। యోదెవేభ్యఆతపతి। యోదేవానాంపురోహితః।పూర్వోయోదేవేభ్యోజాతః।నమోరుచాయబ్రాహ్మయె। ఋచంబ్రాహ్మంజనయంతః। దేవాఅగ్రేతదబ్రువన్। యస్త్వైవంబ్రాహ్మణోవిద్వాన్। తస్యదేవా అసన్వశే। హ్రీశ్చతెలక్ష్మీశ్చపత్న్యౌ। అహోరాత్రెపార్శ్వే నక్షత్రాణిరూపం। అశ్వినౌవ్యాప్తం। ఇష్టంమనిషాణ। అముంమణిషాణ। సర్వంమణిషాణ॥

పదవిభాగము॥ తస్య। ధీరాః। పరిజానంతి। యోనిం। మరీచీనాం। పదం। ఇచ్ఛంతి। వేధసః। యః। దెవేభ్యః। ఆతపతి। యః। దేవానాం। పురోహితః। పూర్వః। యః। దేవేభ్యః। జాతః। నమః। ఋచాయ। బ్రహ్మయె।ఋచం। బ్రాహ్మ్యం। జనయంతః। దేవాః। అగ్రె। తత్। అబ్రువన్। యః। తు। ఏవం। బ్రాహ్మణ విద్వాన్। తస్య। దేవాః।అసన్। వశె। హ్రీః। చ। లక్ష్మీః। చ। పత్న్యౌ। అహోరాత్రె। పార్శ్వే। నక్షత్రాణి। రూపం। అశ్వినౌ। వ్యాత్తం।ఇష్టం। మణిషాణ

అముం। మణిషాణ। సర్వం। మణిషాణ॥
అర్థము॥ యః। యేత్వష్టప్రజాపతి। యోనింజగ
త్కారణమును। ఇచ్ఛంతి। సంకల్పించినవాడవుచుంఛు
న్న। దేవేభ్యః। గరుడగంధర్వాదిదేవతులకొఱకె।పూ
ర్వః। పూర్వము। మరీచీనాం। మరీచి। అత్రి అంగిరసు
డు మొదలుగాగల। వేధసః। బ్రహ్మలను। పదం। జగద
భివృద్ధిమార్గమునుగూర్చి। జనయంతః। పుట్టించినవా
డాయనో। యః। యొత్వష్టప్రజాపతి। దేవేభ్యః। త్ర
యస్త్రింశత్కోటిదేవతులకొరకు। ఆతపతి। ప్రపంచ
ప్రాణులయందంతటాప్రణవస్వరూపేణ వ్యాపించుచు
న్న।ఆపరమాత్ముడె।అబ్రువన్।విశ్వమునకుకర్మస్వరూ
పుడనిచెప్పెనో। యః। యేత్వష్టప్రజాపతి।తస్య।ఆవిశ్వ
కర్మకు। పూర్వః। సృష్ట్యాదియందు।జాతః। ప్రాదుర్భ
వుడయి। దేవానాం। స్వర్గ మర్త్యపాతాళములనె
మూడులోకములయందున్నముప్పైమూడుకోట్లదేవ
తలకు। పురోహితః। ఆచార్యస్వరూపుడయి।అసౌ।
ఆయనో।రుచం।చైతన్యస్వరూపుడయిన।ఆత్వష్టప్రజా
పతిని। ధీరాః। ధైర్యవంతులయిన। దేవాః।దేవతులు
బ్రాహ్మ్యం। బ్రహ్మస్వరూపునిగాను। పరిజానంతి। తె
లుసుకున్నవారలయి। రుచాయ। స్వప్రకాశమానము
గు। బ్రహ్మయె। పరబ్రహ్మస్వరూపుడయిన। త్వష్ట
ప్రజాపతికొరకు।నమోస్తు।నమస్కారమును చేసిన్నవా
రలయిరి॥తస్య-ఆవిరాట్స్వరూపుడయిన।త్వష్టప్రజా
పతికి। హ్రీః। లజ్జాభిమానినియగుదేవతయున్ను। ల
క్ష్మీశ్చ। ఐశ్వర్యాభిమానిని. యగుదేవతయున్ను। ప

త్న్యౌ। భార్యలు, అహోరాత్రే। దివారాత్రములు।
పార్శ్వే।కుడియెడమభాగములు।నక్షత్రాణి-భిన్నములు
గాప్రకాశించుచున్న నక్షత్రములు రూపం।శరీరం। ఏ
వం। యీవిధముగాను। విద్వాన్। తెలుసుకున్న। బ్రా
హ్మణః। బ్రాహ్మణుడు। మేతత్। ఏవిరాట్ స్వరూపము
నందు। అసన్వశే। ఐక్యమవుచున్నాడో। తె।ఆసాన
కసనాతనాదిబ్రహ్మఋషిగోత్రజుడయిన।బ్రాహ్మణు
డు। అశ్వినౌ। మనుమయమరీచ్యాదిబ్రహ్మవంశజులయి
నఅశ్వినీదేవతలుమొదలుగాగల। దేవాః।ముప్పైమూ
డుకోట్ల దేవతలు। తత్। ఆవిరాట్ స్వరూపుడయిన
త్వష్టప్రజాపతినిగూర్చి,యిష్టం। మనోభీష్టములయినధ
ర్మార్థకామమోక్షములను। మణీషాణ। యిషుమా।అ
ముం। యిహసంబంధమయిన పుత్రమిత్రకళత్రాదులు
న్ను। మనీషాణ।యిషుమా। సర్వం। యిహపరసౌఖ్య
ములయిన।సమస్తమును న్ను।మనీషాణ। యిషుమా।వా
న్యత్తం। యీప్రకారముగాప్రార్థించినవారలయి। న
మః। నమస్కారముచేయుచున్నారనిమంత్రార్థము॥

తాత్పర్యము॥స్థావరజంగమాదిసమస్తప్రాణిహృ
త్కమలములయందుప్రణవస్వరూపేణప్రకాశించుచు
న్న విశ్వకర్మయొక్క ముఖకమలమునందుదయించినఆ
హాభువనబ్రహ్మఋషి ప్రజలనుసృష్టించవలెననే ఇచ్ఛ
కలవాడవుచున్న త్వష్టబ్రహ్మ॥ అనే నామము
చేత। ప్రాదుర్భవించి। దేవతులకంటె ముందు। మరీ
చి। అత్రి। అంగీరస। పులస్త్య పులహ। పౌలస్త్య। కస్య
ప। దక్ష। గుగురు। అనునవబ్రహ్మలనుపుట్టించిన। మె

త్వష్టప్రజాపతి।మనుమయమరీచ్యాది। చతుర్దశబ్రహ్మ
వంశజులయిన। ముప్పైమూడుకోట్లదేవతులకు। ఆచా
ర్యస్వరూపుడాయనో। ఆత్వష్టప్రజాపతిని। పరమా
త్మస్వరూపునిగా తెలుసుకుని। యేదేవతులునమస్కా
రము చేయుచుండిరో।సానగసనాతనాదిపంచబ్రహ్మ
ఋషిగోత్రజులయిన బ్రాహ్మణులు। యీవిధముగా
తెలుసుకొని। యేపరమాత్మయందైక్యమవుచున్నారో
ఆబ్రాహ్మణులు। ఆదేవతులు। యిహపరసౌఖ్యముల
యున్న। ధర్మార్థకామమోక్షములనుకలుగచేయుమని
ఆవిరాట్స్వరూపుడయిన త్వష్టప్రజాపతిని ప్రార్థించి
నవారలయి నమస్కారముచేయుచున్నారని తాత్పర్య
ము॥ ఓంశాంతి శ్శాంతి శ్శాంతిః॥

## ఆచార్యగురుపారంపర్యము.

శ్రీనిర్విశేషచిన్మాత్ర స్వరూపుడైన విశ్వకర్మవల్ల
నుండి పృధివ్యప్తేజోవాయు రాకాశములనె అయిదు
భూతములు।సానగసనాతనఅహభువనప్రత్నసుపర్ణ
అనుఅయిదుగురుబ్రహ్మఋషులు। ఋగ్యజుస్సామాధ
ర్వణప్రణవములనె అయిదువేదములు।పుట్టెను। ఆపం
చభూతములు। ఆబ్రహ్మఋషిగోత్రములయందు। మ
నుమయ త్వష్టశిల్పిదైవజ్ఞాఅను పంచబ్రహ్మలు ప్రా
దుర్భవించిరి। ఆపంచబ్రహ్మలవల్లనుండి ప్రపంచమని
చెప్పబడుచుండిరి। ఆప్రపంచప్రజలుమను సంబంధుల
గుటవలన మానవులని శాస్త్రతః ప్రమాణములేర్పడి
యుండుటవలన అట్టిమనుబ్రహ్మ మానవధర్మశాస్త్ర
మున్ను ఆశ్వలాయనసూత్రమున్ను శైవమతమున్ను

మయబ్రహ్మ వాస్తుశాస్త్రమున్ను ఆపస్థంభసూత్రమున్ను వైష్ణవమతమున్ను త్వష్టబ్రహ్మశ్రౌత శాస్త్రమున్ను ద్రాహ్యాయనసూత్రమున్ను అద్వైతమతమున్ను శిల్పబ్రహ్మ శిల్పశాస్త్రమున్ను రౌప్యాయనసూత్రమున్ను ద్వైతమతమున్ను! దైవజ్ఞబ్రహ్మజ్యోతిష శాస్త్రమున్ను కాత్యాయనసూత్రమున్ను సౌరమతమున్ను యీబ్రహ్మఋషులు యీవిధముగా నేర్పరిచినవారలయిరి.

మనుబ్రహ్మవంశజులయినబ్రాహ్మణులకుసానగసగోత్రము- పంచారుషేయము- ఋగ్వేదము- ఋక్శాఖా- ఆశ్వలాయనసూత్రము- మతముశైవము, మయబ్రహ్మవంశజులయిన బ్రాహ్మణులకు సనాతనగోత్రము, త్రయారుషేయము, యాజుర్వేదము, యజుశ్శాఖా, ఆపస్తంభసూత్రము, మతమువైష్ణవము, త్వష్టబ్రహ్మవంశజులయినబ్రాహ్మణులకు అహంభువనసగోత్రము, త్రయారుషేయము, సామవేదము, సామశాఖా ద్రాహ్యాయనసూత్రము, మతముఅద్వైతము, శిల్పబ్రహ్మవంశజులయినబ్రాహ్మణులకు ప్రత్నసగోత్రము, త్రయారుషేయము, అధర్వణవేదము, అధర్వణశాఖా రౌప్యాయనసూత్రము, మతముద్వైతము, దైవజ్ఞ బ్రహ్మవంశజులయినబ్రాహ్మణులకు సుపర్ణసగోత్రము, పంచారుషేయము, ప్రణవవేదము, ప్రణవశాఖా కాత్యాయనసూత్రము, మతముసౌరవము, శైవ వైష్ణవాద్వైతద్వైతసౌరమతస్థులయిన యీబ్రహ్మవంశజులగుబ్రాహ్మణులు శ్రౌతసంబంధమైన స్మార్తా

చారపరులయివున్నారు మర్త్యమందున్న సానగ సనాతనాది బ్రహ్మఋషిగోత్రజులయిన బ్రాహ్మణగణము పదకొండుకోట్లు, పాతాళమందున్న కశ్యప,అత్రి, ఆంగిరసాదిబ్రహ్మసంబంధులయినబ్రహ్మగణము పదకొండుకోట్లు, స్వర్గమందున్న మనుమయాది బ్రహ్మవంశజులయినదేవగణముపదకొండుకోట్లు, స్వర్గమర్త్య పాతాళములయందున్న 'మూడుపదకొండ్లుముప్పైమూడుకోట్లదేవతులకు' బ్రహ్మత్వసిద్ధికొరకు గాయత్రీదేవతయున్ను, ఐశ్వర్యవృద్ధికొరకుసావిత్రీదేవతనున్ను, విద్యావృద్ధికొరకు సరస్వతీదేవతను గాయత్రీ సావిత్రీ సరస్వతీఅనునీ దేవిత్రయమును త్రిపీఠములుగా నేర్పరచి తాను యీదేవతులకు ఆచార్యత్వమును చేశెను॥

పురుషసూక్తే॥ యోదేవానాంపురోహితః॥ యే త్వష్టప్రజాపతి దేవతులకు ఆచార్యస్వరూపుడవుచుండెనో॥

యజుర్వేదే॥ విశ్వరూపోవై త్వాష్ట్రఃపురోహితో దేవానామాసీత్॥ ఆత్వష్టప్రజాపతి కొమారుడు విశ్వరూపుడున్ను॥

అధర్వణే॥ పాత్రతఃపురోహితోదేవానాం బృహస్పతిః॥ ఆత్వష్టప్రజాపతిమనుమడయినబృహస్పతియున్ను॥ ఆంగిరసబ్రహ్మకొమారుడనిఅర్ధము॥ యీముగ్గురు దేవతులకుఆచార్యత్వముచేశినవారలైరనిఅర్థము

శిల్పశాస్త్రే॥ త్వష్టాకృతాయుగాచార్యస్త్రేతాయాంగిష్వతిస్మృతః। ద్వాపరేవిశ్వరూపశ్చ [illegible]

ధాయనస్స్మృతః॥ త్వష్టప్రజాపతి కృతయుగమునందు
న్ను, బృహస్పతిత్రేతాయుగమునందున్ను, విశ్వరూ
పుడు ద్వాపరమునందున్ను, ఆచార్యత్వమును చేయు
చుండగా కొంతకాలమునకు కలియుగము సంప్రా
ప్తమైనందున సానగ సనాతనాది బ్రహ్మఋషిగోత్ర
జులయిన బ్రాహ్మణులు కలిధర్మముచేత స్మార్తాచా
రపతిత్యాగులగుటవలన ఆత్వష్టప్రజాపతి బోధాయ
నాచార్యస్వరూపముచేబ్రహ్మావతారమందవతరించిబో
ధాఅయనంయస్యసః బోధాయనః। బ్రాహ్మణ్యమును
బోధించినవారలయి। తిరిగి। శైవము అద్వైతమతాం
తర్భావముగానున్ను, సౌరవము ద్వైతమతాంత
వముగానున్ను, విశిష్టాద్వైతము ప్రత్యేకముగానున్ను
ఏర్పరచిగాయత్రీపీఠమునకు ద్వైతమతాధ్యక్షులయిన
శ్రీవేంకటాచార్యస్వాములవారినిన్ని, సావిత్రీపీఠమున
కు విశిష్టాద్వైతమతాధ్యక్షులయిన శ్రీవడుఘాచార్య
స్వాములవారినిన్ని అద్వైతమతాధ్యక్షులయిన త్మరు
శ్రీసరస్వతిపీఠమునకు గానున్ను ఏర్పడినవారలయి ఈ
త్రమతానుగుణ్యముగాను తాసూత్రమునుచేశి యీ
సానగసనాతనాది బ్రహ్మఋషిగోత్రజ్ఞులయిన బ్రా
హ్మణులను స్మార్తాచారమునందు ప్రవర్తింపచేసి
నవారలయిరి॥ శ్రీబోధాయన బోధశక్తివిభవోసూ
త్రానుగమ్యార్థ కృద్వేదానుక్రమపాదపాదనిగమ
ప్రారంభజృంభక్రియాసర్వంనిర్మితకర్మకాండమఖిలం
జానాసివిశ్వప్రభో॥ శ్రీమదాచార్యగురవేనమః॥

**సంపూర్ణము.**